రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం :

గానం :

# 66. ఆదుకోవయ్యా

ప॥ ఆదుకోవయ్యా ! ఆర్త జన సంత్రాణ ! శీలా

మంత్రాలయాధీశ ! మహనీయా ! పాహి ! ॥ఆదుకో॥

చ॥1 జనన మరణపు చక్రబాధలు - జన్మ జన్మల వ్యథల గాథలు

దుర్భరమ్ములు - దుస్సహమ్ములు - చాలునయ్యా చాలురా ॥ఆదుకో॥

చ॥2 ఏమి యీ చీకటుల తెరలు - ఏమి ఈ ఎదలోని పొరలు

నిర్భయమ్ముగ - నిశ్చయమ్ముగ - నడచు మార్గం లేదయా ॥ఆదుకో॥

చ॥3 గుండె దీపం ఆరిపోగా - అంధకారం అలమి రాగా

కాంతి ద్వారం శాంతి తీరం - చూపు దైవం నీవెగా ॥ఆదుకో॥